తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
21 జూన్ 2026
పేజీలు : 8
Follow :



## హౌసింగ్ బోర్డు కాలనీలో

# ఉచిత వైద్య శిబిరం

### 7వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ కుమార్

**కరీంనగర్ అర్బన్, జూన్ 20 (జనంసాక్షి) :**
శనివారం రోజు నగరంలోని 7వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో అపోలో రీచ్ హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ కార్యకరమానికి డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచితంగా బీపీ, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలతో పాటు గుండెకు సంబంధించి ఉచితంగా ఈసీజీ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ కుమార్ అపోలో ఆస్పత్రి నుండి వచ్చిన డాక్టర్ల బృందాన్ని సన్మానించి ప్రతీ 6 నెలలకోసారి మా డివిజన్ లో ఇలాంటి క్యాంప్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ సీనియర్ సిటిజన్స్ అస్సోషియేషన్ అధ్యక్షుడు చందా సుధాకర్, కార్యదర్శి పాల్తేపు సుధాకర్, సభ్యులు గణపతి రెడ్డి, నలువాల రాజేందర్, రవీందర్ రాజు, లక్ష్మీనారాయణ, సుదర్శన్, వీరేశం, శంకరా చారి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 2,703 కేసుల పరిష్కారం.. రూ.3.01 కోట్ల పరిహారం




**కరీంనగర్ లీగల్, జూన్ 20 ( జనంసాక్షి) :**
కరీంనగర్ జిల్లా న్యాయ సేవా సంస్థ (డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ) ఆధ్వర్యంలో శనివారం రోజు నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో భారీ సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యాయి. వివిధ విభాగాలకు సంబంధించిన మొత్తం 2, 703 కేసులు రాజీ మార్గంలో పరిష్కరించి, బాధితులకు రూ. 3,01,43,416 పరిహారం మంజూరు చేశారు. లోక్ అదాలత్‌లో 56 సివిల్ కేసులు, 90 క్రిమినల్ కేసులు, అలాగే 2, 557 ప్రీ-లిటిగేషన్ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా వివాదాలను సుదీర్ఘ న్యాయ ప్రక్రియకు వెళ్లకుండా పరస్పర అంగీకారంతో పరిష్కరించడం వల్ల సమయం, ధనం ఆదా అవుతుందని న్యాయాధికారులు పేర్కొన్నారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులతో పాటు కోర్టుకు రాకముందే పరిష్కరించగల ప్రీ-లిటిగేషన్ కేసులను రాజీ పద్ధతిలో పరిష్కరించడం ద్వారా ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించగలిగామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసిందని, భవిష్యత్తులో కూడా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. కేసుల పరిష్కారంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసినట్లు వెల్లడించారు.

## ఒలింపిక్ డే రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 20 (జనంసాక్షి)**
అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 40వ ఒలింపిక్ డే రన్‌ను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి ఒలింపిక్ డే రన్‌ను ప్రారంభించారు. జడ్‌పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల, కామారెడ్డి వద్ద ప్రారంభమైన రన్ కాకతీయ నగర్‌లోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల వరకు కొనసాగింది. ఈ రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులు, యువత, క్రీడాభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఒలింపిక్ స్ఫూర్తి, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఐక్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు విక్టర్ గిరి, సంబంధిత జిల్లా అధికారులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్



కన్వీనర్ డా. కె.పి. అనిల్ కుమార్, చైర్మన్ డా. ఎం. జైపాల్ రెడ్డి, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

### పారమిత హెరిటేజ్ పాఠశాలలో

## ఘనంగా ఫాదర్స్ డే, అంతర్జాతీయ సంగీత దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ అర్బన్, జూన్ 20 (జనంసాక్షి) :**
స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఫాదర్స్ డే, అంతర్జాతీయ సంగీత దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ హన్మంత రావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేడుకలలో భాగంగా తండ్రుల కోసం ప్రత్యేకంగా పలు వినోదాత్మక ఆటలు, సరదా పోటీలు, కుటుంబ బంధాలను బలోపేతం చేసే కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరై తండ్రులు ఉత్సాహంగా పాల్గొని, తమ పిల్లలతో కలిసి ఆనంద క్షణాలను గడిపారు. పాఠశాల ప్రాంగణం మొత్తం నవ్వులు, సందడి, హర్షధ్వానాలతో కళకళలాడింది. విద్యార్థుల తండ్రులు క్రీడలలో పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన తండ్రులకు పాఠశాల డైరెక్టర్ హన్మంత రావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా ఇ. ప్రసాద రావు మాట్లాడుతూ... తండ్రి కుటుంబానికి బలమైన ఆధారం అని, పిల్లల ఎదుగుదలలో ఆయన పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. అలాగే సంగీతం వ్యక్తిత్వ వికాసానికి, మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, నిఖిత , సంగీత ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## సుడా నిధులు 20 లక్షలతో యుజిడి పనులకు శంకుస్థాపన

### పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ అర్బన్, జూన్ 20 (జనంసాక్షి) :**
53వ డివిజన్ శర్మనగర్ లో సుడా నిధులు 20 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కలిసికట్టుగా ముందుకు సాగుతామని అంతర్గత రోడ్లు డ్రైనేజీలకు నిధులు వెచ్చించి ఎక్కడికక్కడ పనులను వేగవంతం చేయడం జరుగుతుందని అన్నారు. ఇంకా చాలా ప్రాంతాలలో చేయాల్సి ఉందని సాధ్యమైనంత వరకు పనులను గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని చూస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ రాజేంద్ర ప్రసాద్, కార్పొరేటర్ కొంపెల్లి శ్వేతా రమణ, మహమ్మద్ మేరాజ్, సమియోద్దీన్, హరికృష్ణ, అబ్దుల్ వసీం, అనిల్, రాము, శ్రీనివాస్, కలీమ్ ముల్కల కవిత, అస్థాపురం తిరుమల, జ్యోతిరెడ్డి, కీర్తి కుమార్, బషీర్, ఇమ్రాన్, వర్క్ ఇన్స్పెక్టర్ అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రతి చిన్నారికి ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యం



**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**- జూన్ 28న పల్స్ పోలియో బూత్ డే, 29-30 తేదీల్లో ఇంటింటి సందర్శనలను పకడ్బందీగా చేపట్టాలి**

**- జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం**

**పెద్దపల్లి,జూన్ 20(జనంసాక్షి) :**
జిల్లాలోని ప్రతి చిన్నారికి ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం, పల్స్ పోలియో కార్యక్రమం, పెద్దపల్లి, గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న వైద్య సేవల పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జూన్ 28, 2026న పల్స్ పోలియో బూత్ డే నిర్వహించి, జూన్ 29, 30 తేదీలలో ఇంటింటి సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు 62,902 మంది చిన్నారులకు పోలియో నిరోధక రెండు చుక్కల మందు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లాలో మొత్తం 8,38,373 జనాభా, 1,98,242 కుటుంబాలు ఉండగా, పోలియో కార్యక్రమం నిర్వహణ కోసం 381 పోలియో బూత్‌లు,25 మొబైల్ బృందాలు, 24 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోలియో కార్యక్రమం జరిగే రోజుల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ట్రాన్సిట్ బృందాలు ఏర్పాటు చేసి ప్రయాణికుల పిల్లలకు పోలియో చుక్కలు అందించాలని సూచించారు. సంక్షేమ, విద్యాశాఖలు పూర్తి సహకారం అందించాలని కోరారు.అనంతరం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహణపై సమీక్షిస్తూ, జూలై 13, 2026న ప్రధాన కార్యక్రమం, జూలై 20న మాప్-అప్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 2,27,251 మంది పిల్లలు, కిశోరులకు అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు వివరించారు.ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు జిల్లాలోని అన్ని గురుకుల పాఠశాలలు, వసతి గృహాలలోని విద్యార్థులకు కూడా నులిపురుగుల నివారణ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమన్వయంతో పనిచేసి పల్స్ పోలియో కార్యక్రమం, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అర్హులైన ఏ ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమాలకు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అనంతరం పెద్దపల్లి, గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న వైద్య సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఆసుపత్రులలో అవసరమైన మరుగుదొడ్లు పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని, మరమ్మతులు లేదా పునరుద్ధరణ అవసరమైతే అంచనా వ్యయ ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఆసుపత్రుల నిర్వహణకు అవసరమైన ప్లంబర్లు, అదనపు సిబ్బంది అవసరాలపై ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.ఆసుపత్రులలో పారిశుధ్యాన్ని అత్యున్నత ప్రాధాన్యతగా తీసుకోవాలని, రోగులకు అవసరమైన పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఓపీ సేవలు రద్దీ లేకుండా క్యూవిధానంలో క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు.అదనపు అంబులెన్స్ సమకూర్చేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని అధికారులను ఆదేశించారు. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిర్దేశిత మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రాబోయే రెండు నెలలకు అవసరమైన మందులు, సిరంజీలు, ఇతర వైద్య పరికరాల అవసరాలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. శ్రీధర్, గోదావరిఖని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్. హిమబిందు సింగ్, సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి,జూన్ 20(జనంసాక్షి) :
అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం గాయత్రి విద్యానికేతన్‌లో యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ యొక్క ప్రాముఖ్యతను వివరించి, యోగ ద్వారా కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలను తెలియజేశారు.కార్యక్రమంలో భాగంగా యోగా గురువు మరియు గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ ప్రత్యేక యోగా శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులలో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, క్రమశిక్షణ పెంపొందించడానికి, అలాగే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు ఉపయోగపడే పలు యోగాసనాలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు.అంతేకాకుండా ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఒత్తిడిని తగ్గించుకోవడానికి, మానసిక ప్రశాంతతను పొందడానికి అనుసరించాల్సిన యోగాసనాల గురించి కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, చురుకుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా 8వ తరగతికి చెందిన సంపంగి ప్రవీణ్ తన అద్భుతమైన యోగ విన్యాసాలతో అందరినీ ఆకట్టుకొని ప్రత్యేక ప్రశంసలు అందుకున్నాడు.కార్యక్రమం అనంతరం విద్యార్థులు యోగ యొక్క విశిష్టతను తెలుసుకొని, ప్రతిరోజూ యోగ సాధన చేయాలని సంకల్పించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పెద్దపల్లి బస్టాండ్ పై కప్పు పనులను పరిశీలించిన ఆర్టీసీ డిఎం కవిత

**- స్థానిక ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన డి ఎం**

**పెద్దపల్లి,జూన్ 20 (జనంసాక్షి) :**
పెద్దపల్లి బస్టాండ్ లోని క్యాంటీన్ లోపల బిల్డింగ్ పై కప్పు బిచ్చులు ఊడిపోగ స్థానిక స్టేషన్ మేనేజర్ కె ఆర్ రెడ్డి ఓ కాంట్రాక్టర్ తో పనులు ప్రారంభించి మరమ్మతు చేపిస్తున్నారు. శుక్రవారం గోదావరిఖని డిపో మేనేజర్ కవిత జరుగుతున్న పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ తో మాట్లాడుతూ నాణ్యత గల మెటీరియల్ తో దీర్ఘకాలం పనిచేసే విధంగా పనులు చేయాలని సూచించారు. అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు.తర్వాత జిల్లా అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.



# యూరియా సరఫరాలో తెలంగాణ దేశానికే ఆదర్శం

**- ప్రభుత్వ విప్ సి ఎచ్ విజయరమణారావు**

**- యూరియా బుకింగ్ యాప్‌ను సమర్ధవంతంగా వినియోగించాలి**

**- బోనస్ పొందాలంటే ప్రభుత్వం గుర్తించిన ఏడు వరి రకాలనే సాగు చేయాలి**

**- జిల్లాలో యూరియా కొరతకు తావులేదు**





**పెద్దపల్లి,జూన్ 20(జనంసాక్షి) :**
యూరియా సరఫరాలో యాప్ ఆధారిత విధానాన్ని అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ కొప్పుల వెంకటరెడ్డి తో కలిసి యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై ఎరువుల డీలర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ రైతులు యూరియా కొనుగోలులో ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చొరవతో పెద్దపల్లి జిల్లాలో యూరియా బుకింగ్ యాప్‌ను రబీ పంట కాలంలో ప్రవేశపెట్టినట్లు తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించగా వారు పూర్తి సహకారం అందిస్తున్నారని చెప్పారుగత రబీ సీజన్‌లో జిల్లాలో 4 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరపై కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను పొందాలంటే రైతులు బీపీటీ, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, తెలంగాణ సోనా, వరంగల్-44, 1638, 7715 అనే ఏడు సన్నా వరి రకాలనే సాగు చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలను సిద్ధంగా ఉంచామని, రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులు, డీలర్లను ఆదేశించారు.రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందే అవకాశం ఉందన్నారు. జూన్ 30 నుంచి రైతు భరోసా ఖరీఫ్ నిధులు విడుదల కానున్నాయని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విశేష పురోగతి సాధించామని, గత రెండున్నర సంవత్సరాల్లో విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేసి రాష్ట్రస్థాయి గుర్తింపు పొందినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,లి గత ఖరీఫ్ సీజన్‌లో అధికారులు, డీలర్లు, రైతుల సహకారంతో జిల్లాలో యూరియా సమస్య తలెత్తలేదని, అందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.యాప్ ద్వారా ఎక్కడి నుంచైనా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించామని, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతిరోజూ బుకింగ్‌లను పర్యవేక్షించాలని తెలిపారు. రైతులకు అవసరానికి మించి యూరియా అందకుండా, ఎవరూ ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.యాప్‌కు సంబంధించిన సమస్యలు తలెత్తిన వెంటనే 8 నుంచి 10 గంటల్లో పరిష్కరించాలని, జిల్లాలో ఆందోళనతో అధిక కొనుగోళ్లు జరగకుండా అధికారులు, డీలర్లు రైతులతో సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. గత సీజన్‌లో అక్రమాలకు పాల్పడిన కొన్ని దుకాణాలపై చర్యలు తీసుకున్నామని, ఈసారి ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా కేవలం యాప్, ఈ-పాస్ విధానంలోనే యూరియా సరఫరా చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, ఎరువుల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టకు ముస్తాబైన పెద్దమ్మతల్లి ఆలయం

### ○ జూన్27 నుండి జులై 2వరకు జాతర మహోత్సవం...
### ○ కోటి 50లక్షలతో 10గుంటల స్థలంలో ఆలయం నిర్మాణం...
### ○ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరుతున్న ముదిరాజులు..

**చిగురుమామిడి జూన్20 (జనంసాక్షి):** ఈనెల 27నుండి జులై 2వరకు చిగురుమామిడి మండల కేంద్రంలో జరిగే శ్రీపెద్దిరాజు,పెద్దమ్మతల్లి నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి ఆలయాన్ని అన్ని హంగులతో ముదిరాజులు ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా శనివారం జాతరకు సంబంధించిన పోస్టర్లను, కరపత్రాలను, ఆహ్వాన పత్రికలను ఆలయం వద్ద ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చెరుకు సంజీవ్ ఆధ్వర్యంలో ముదిరాజులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజులు మాట్లాడుతూ కరీంనగర్ నుండి హుస్నాబాద్ వెళ్లే ప్రధాన రహదారి పక్కన 10గుంటల స్థలంలో కోటి 50లక్షల రూపాయలతో అన్ని హంగులతో విశాలమైన స్థలంలో ఎక్కడ లేని విధంగా పెద్దమ్మతల్లి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించినట్లు చెప్పారు. ఈనెల 24న బుధవారం పోచమ్మ బోనాలు,29న సోమవారం పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట, 30న మంగళవారం ఘటంకుండ, జూన్ 1న బుధవారం పెద్దమ్మతల్లి బోనాలు,జూన్



2న గురువారం ఓడిబియ్యంతో వారం రోజులపాటు జరిగే శ్రీపెద్దమ్మ తల్లి జాతరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలువైపుల నుంచి పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ముదిరాజులు కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చెరుకు సంజీవ్ కుమార్,ఉపాధ్యక్షులు పొగాకుల రమేష్,కార్యదర్శి గూడ సతీష్ కుమార్, సంఘం పెద్దమనుషులు పొన్నం వెంకటరాజయ్య, చెరుకు చిన్నసమ్మయ్య, కార్యవర్గ సభ్యులు చెరుకు నర్సయ్య, పొన్నం బాలయ్య, పొగాకుల శ్రీకాంత్, జెట్టి సమ్మయ్య,బొల్లి రాములు,మల్లం సదానందం తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## మండల పరిధిలో విస్తృత తనిఖీలు

**మల్యాల జూన్ 20 (జనం సాక్షి)**
ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంపొందించడం మరియు నేరాలను ముందుగానే అరికట్టడం లక్ష్యంగా జిల్లా ఎస్పీ మార్గదర్శకాలు మేరకు,బాంబ్ డిటెక్షన్ మరియు డాగ్ స్క్వాడ్ బృందం శనివారం మండల పరిధిలో బాంబ్ డిటెక్షన్ టీమ్‌తో పాటు గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల గుర్తింపులో నైపుణ్యం కలిగిన డాగ్ స్క్వాడ్ కుక్కతో విస్తృతంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. మండల పరిధిలోని క్రాస్ రోడ్ ప్రాంతం కొండగట్టు బస్ స్టాండ్,దుకాణాలు,విగ్రహాల ప్రాంతాలు,ప్రభుత్వ కార్యాలయ భవనాలు, అనుమానాస్పద ప్రదేశాలు, దుకాణాలు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలను సమగ్రంగా పరిశీలించారు. ముఖ్యంగా గంజాయి సరఫరా జరుగుతుందేమో అన్న అనుమానంతో ప్రత్యేక దృష్టి సారించారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్

**మల్యాల జూన్ 20 (జనంసాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామిని శనివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.రాజగౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు,అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం అడిషనల్ కలెక్టర్‌కు ఘన స్వాగతం పలికారు. ఆలయ స్థానాచారి కపిందర్ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. సుపేరెండెంట్ సునీల్ శాలువ కప్పి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.



## పెద్దపల్లి జిల్లాకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకువచ్చిన కలెక్టర్ కు టీఎన్జీఓ సంఘం ఆధ్వర్యంలో సన్మానం

పెద్దపల్లి,జూన్ 20(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేస్తూ ప్రభుత్వ పాఠశాలలకు నూతన రూపు తీసుకువచ్చి, విద్యార్థుల ప్రవేశాలను గణనీయంగా పెంచడంతో పాటు ఉత్తమ విద్యా ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మరియు జిల్లా విద్యాధికారి శారద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు అందుకోవడం పట్ల పెద్దపల్లి టీఎన్జీఓ జిల్లా సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టీఎన్జీఓ జిల్లా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష ని ఘనంగా సన్మానించారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేందుకు వారు చేసిన కృషి ప్రశంసనీయమని సంఘ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షురాలు గోపు అనిత, ఉపాధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్, స్వప్న, కలెక్టరేట్ వింగ్ అధ్యక్ష కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, కోశాధికారి రామచంద్రం, అలాగే శిల్పా, సౌమ్య, రామదేవి, స్వప్న, ప్రవీణ్, సంతోష్, ప్రచేతన్ తదితర టీఎన్జీఓ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాకు మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పురస్కారాలు తీసుకురావాలని కలెక్టర్ మరియు జిల్లా విద్యాధికారిని సంఘ ప్రతినిధులు ఆకాంక్షించారు.





## పెన్షన్ దారులు ముఖ ఆధారిత గుర్తింపు చేసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 20 (జనంసాక్షి).**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని 28 వార్డులలో వివిధ రకాల పెన్షన్ పొందుతున్న వారు తమ ముఖ ఆధారిత గుర్తింపు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ లోకేష్ ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ పరిధిలోని 28 వార్డులలో 6650 మంది పెన్షన్ దారులు ఉండగా వీరిలో వార్డు ఆఫీసర్ల ద్వారా 6126 మంది ముఖ ఆధారిత గుర్తింపు చేసుకున్నారని,మరో 524 మంది ముఖ ఆధారిత గుర్తింపు సోమవారంలోగా చేసుకోకపోతే అట్టివారి పెన్షన్ రద్దు అవుతుందని ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలోని కోనాయపల్లి, అయ్యరుపల్లి గ్రామాలలోని పెన్షన్దారులు పోస్ట్ ఆఫీస్ ద్వారా పెన్షన్ తీసుకుంటున్నారని ఆయన తెలిపారు.

## కలెక్టర్ ను సన్మానించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు

**పెద్దపల్లి,జూన్ 20(జనంసాక్షి) :** విద్య ప్రమాణాల పెంపులో పెద్దపల్లి జిల్లా అగ్రగామిగా నిలిచినందుకు గాను శుక్రవారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గవర్నర్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షను కలెక్టరేట్ లో ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శాలువాతో సత్కరించారు.



# రేకుర్తిలో విషాదం..

### ఈతకు వెళ్లిన 16 ఏళ్ల బాలుడు మృతి

**కరీంనగర్ కల్చరల్ , జూన్ 20 (జనం సాక్షి):**
కరీంనగర్ నగర శివార్లలో శనివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లిన ఓ బాలుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందడంతో రేకుర్తి ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించగా, స్థానికులు తీవ్రగ్భ్రాంతికి గురయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, రేకుర్తి పరిధిలోని స్వామి కాలనీకి చెందిన షాకీర్ ఖాన్ (16), ఆజిమ్ ఖాన్ కుమారుడు. శనివారం సాయంత్రం తన స్నేహితులతో కలిసి రేకుర్తి బతుకమ్మ చెరువు సమీపంలోని ఓ బావి వద్దకు వెళ్లాడు. అక్కడ సరదాగా ఈత కొట్టేందుకు బావిలోకి దిగిన షాకీర్ ఖాన్, నీటి లోతును సరిగ్గా అంచనా వేయలేక ప్రమాదవశాత్తు మునిగిపోయాడు. కొంతసేపటి వరకు బాలుడు నీటిపైకి రాకపోవడంతో అతనితో పాటు వెళ్లిన స్నేహితులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో ఘటనాస్థలికి చేరుకుని బాలుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు రెస్క్యూ సిబ్బందితో కలిసి హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. పోలీసుల పర్యవేక్షణలో రెస్క్యూ బృందాలు బావిలో గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. కొంతసేపటి శ్రమ అనంతరం షాకీర్ ఖాన్ మృతదేహాన్ని బావి నుంచి వెలికి తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.
కుమారుడి మృతవార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. చిన్న వయసులోనే షాకీర్ ఖాన్ మృతి చెందడం స్థానికులను కలచివేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది

## బి,ఆర్,ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య

**సిరిసిల్ల టౌన్ జూన్ 20 (జనంసాక్షి)**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిందని బి, ఆర్,ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య విమర్శించారు. సిరిసిల్లలోని బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్ల బి, ఆర్ ఎస్ పాలనలో ఉన్నటువంటి పచ్చని అభివృద్ధిని సీ,ఎం రేవంత్ రెడ్డి అబద్ధపు పాలన భ్రష్టు పట్టించిందని, రేవంత్ రెడ్డి మాటల్లోనే తేటతెల్లమవుతుందన్నారు, ఆనాడు కరోనా వచ్చినా, అనేక అడ్డంకులు కలిగించినా, కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనకపోయినా, రైతులకు రైతాంగానికి ఇబ్బందులు కలగకూడదన్న ఉద్దేశంతో కేసిఆర్ ప్రభుత్వం దాన్యం కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. రైతుల బ్యాంకు ఖాతాలోకి రైతుబంధు డబ్బులు పంపించామని, ఇప్పుడు రైతు భరోసా ఎప్పుడు వస్తుందో రైతుకు తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడం కాదు రైతులను నిరాశ లోకి నెట్టివేస్తుందని విమర్శించారు. రైతు బంధు మార్చి లోపల వేయాలని సూచించిన రేవంత్ రెడ్డి ఇంతవరకు కూడా రైతుబంధు వేయలేదన్నారు, 40 రకాల సన్న వడ్ల రైతులు పండిస్తున్నారు, అన్ని రకాల పంటలను కొంటామనిచెప్పి, రేవంత్ రెడ్డి సర్కార్ వడ్లు కొనుగోలు చేయడం లేదని, క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని, కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టివేసి వడ్లు కొనడం లేదని, కేవలం మూడు శాతం కొనుగోలు మాత్రమే చేసిందని ఆరోపించారు. కోటి ఎకరాల ఆయకట్టు బి,ఆర్,ఎస్, పాలనలో పెరిగిందని అన్నారు. 75 లక్షల రైతులను ముంచే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపిందన్నారు. రైతులను దిక్కుతోచని స్థితిలోకి నెట్టివేసిందని మండిపడ్డారు.



## వీణవంక వ్యవసాయ పర్మిట్ రిజిస్ట్రేషన్ ఉన్న ట్రాక్టర్లతో వాణిజ్యపరమైన ఇసుక రవాణా పై పోలీసుల అకస్మిక తనిఖీలు

**వీణవంక జూన్ 20 (జనంసాక్షి)**

వీణవంక పోలీసుల వ్యవసాయ పర్మిట్ రిజిస్ట్రేషన్ ఉన్న ట్రాక్టర్లతో వాణిజ్యపరమైన ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పై ప్రత్యేక తనిఖీలుఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం రోజున జమ్మికుంట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి వెంకట్ గౌడ్, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి లు కలసి వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక వ్యవసాయ పర్మిట్ ట్రాక్టర్లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా:?ట్రాక్టర్ల సంబంధించిన వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాము.?రేడియం,రిఫ్లెక్టివ్ సేఫ్టీ స్టిక్కర్లతో పాటు ఇతర భద్రతా ప్రమాణాలను తనిఖీలలో ఎటువంటి భద్రతా స్టిక్కర్లు,అవసరమైన ధ్రువ పత్రాలు లేని (13) ఇసుక రవాణా ట్రాక్టర్లను గుర్తించాము.ఒక (01) ట్రాక్టర్ మైనర్ డ్రైవర్ నడుపుతుండగా పట్టుకున్నాము.నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టప్రకారం జరిమానాలు విధించాము.నిబంధనలు పాటించని వాహనాలకు పోలీసుల ఆధ్వర్యంలో సేఫ్టీ స్టిక్కర్లను అంటించాము.ఈ సందర్భంగా డ్రైవర్లకు,వాహన యజమానులకు రోడ్డు భద్రత మరియు చట్టపరమైన నిబంధనలపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించాము.

## లయన్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా బచ్చు వంశీకృష్ణ

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 20 (జనంసాక్షి)**



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ లయన్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడిగా బచ్చు వంశీకృష్ణ నియామకం అయ్యారు. మున్నూరు కాపు కల్యాణ మండపంలో జరిగిన లయన్స్ యూత్ క్లబ్ సమావేశంలో బచ్చు వంశీకృష్ణను లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా సీనియర్ లయన్ అనంతుల శివప్రసాద్ ప్రకటించారు.వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొమ్మ నటరాజ్, కోశాధికారిగా డాక్టర్ వినయ్ లను నియమించినట్లు ఆయన తెలిపారు. వీరితో పాటు 14 మంది డైరెక్టర్లను నియమించారు. నియమితులైన వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన బచ్చు వంశీకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో లయన్స్ యూత్ క్లబ్ అధ్యక్షునిగా నియామకానికి సహకరించిన లయన్స్ క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులందరినీ ఏకతాటిపై తీసుకువచ్చి లయన్స్ యూత్ క్లబ్ సేవలను మరింత విస్తృత పరుస్తామన్నారు. ప్రజలకు విరివిగా సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. పర్యావరణ రక్షణ కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. క్లబ్బు సభ్యత్వం పెంచేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చీకటి సంతోష్ కుమార్, తీగల వెంకటేశ్వరరావు,రాపెల్లి శ్రీధర్, మారం కుమార్, డాక్టర్ ఆనంద్ రెడ్డి, నగుబోతు రవీందర్, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అక్షర జ్ఞానాన్ని మించిన సంపద లేదు కౌన్సిలర్: లింగంపల్లి భాగ్యలక్ష్మి

**సిరిసిల్ల టౌన్ జూన్ 20 (జనంసాక్షి)**



అక్షరం విలువైన సంపదని ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ లింగంపల్లి భాగ్యలక్ష్మి అన్నారు. సిరిసిల్లలోని పెద్దూరు ఎం, పి, హెచ్, ఎస్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోతిలాల్, 8వ వార్డు కౌన్సిలర్ లింగంపల్లి భాగ్యలక్ష్మి, గ్రామ పెద్దలు, లింగంపల్లి సత్యనారాయణ, దొంతినేని అశోక్ రావు, బాలరాజులు పాల్గొని చిన్నారులతో ఓనమాలను దిద్దించి, అక్షరాభ్యాసాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 8వ వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ అక్షరం విలువైన ధనం అని అక్షర జ్ఞానాన్ని మించిన సంపద లేదని, చిన్నారులందరూ బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు చక్రవర్తుల రమాదేవి, ఉపాధ్యాయ బృందం గుండెల్లి రవీందర్, తోట శ్రీనివాస్, మాధవి, లకావత్ ఉమా, బైరి వాణిశ్రీ, కడార్ల కల్పన, నాగులవీణ, నందాల శంకర్, జంగంపల్లి రాజమల్లు, రవికుమార్, మహేష్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## బిఆర్ఎస్వి మండల మాజీ అధ్యక్షులు వొల్లాల శ్రీకాంత్ గౌడ్

**వీణవంక జూన్ 20 (జనంసాక్షి)**



వీణవంక ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రైవేట్ విద్యాసంస్థల లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని బిఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా మాజీ మండల అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రభుత్వ బడులను పూర్తిగా విస్మరిస్తూ విద్యావ్యవస్థను గాలికి వదిలేస్తూ విద్యాశాఖ మంత్రిని నియమించకుండా పేద మధ్యతరగతి ఉన్నత చదువులకు అడ్డుగోడల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు ఆలోచనలు ఉన్నాయని విద్యార్థులు మారిందని పాఠశాలల్లో అధిక ఫీజులు తీసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులకు రక్తాన్ని పీలుస్తూ ప్రవేటు విద్యాసంస్థల దోపిడీ ఓవైపు ప్రభుత్వ పాఠశాలలోమౌలిక వసతులు లేక విద్యా వ్యవస్థ పూర్తిగా గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మత్తు నీదురా వీడి విద్యా శాఖకు మంత్రి నియమించి అదేవిధంగా ప్రభుత్వ పాఠశా లలో మొదలు సదుపాయాలు కల్పించి వీధిలో నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర మాజీ కార్యదర్శి హరీష్ వర్మ అప్పని మండల నాయకులు రాకేష్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీడీలు కొనుక్కొని వస్తాను బయటికి వెళ్లిన వ్యక్తి ఆత్మహత్య

**గాంధారి:జనంసాక్షి జూన్ 20**



బీడీలు కొనుక్కుని వస్తానని ఇంట్లో వారికి చెప్పిన మాటలు చివరి మాటలవుతాయని, ఆత్మహత్య కు పాల్పడతాడని కుటుంబీకులు ఊహించలేక పోయారు. వివరాల్లోకి వెళితే గాంధారి మండలంలోని గురుజాల్ గ్రామానికి చెందిన మంగళవారం పోషయ్య 60 జూన్ 16 నా మిస్సింగ్ కేసు పోలీస్ స్టేషన్లో నమోదు అయింది అయితే ఆ రోజు నుండి ఎంత వెతికి నా కుటుంబీకులకు కనపడకపోవడంతో శనివారం మధ్యాహ్న సమయంలో కర్ణం కుంట బ్రాహ్మణపల్లి అడవి ప్రాంతంలో తునిగి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయి వేలాడుతుండగా వెతుకుతున్న కొడుకుకు మరియు గ్రామస్తులకు కనిపించాడని ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మృతుడు అనారోగ్యంతో కళ్ళు కనబడకుండా మారిసింది పోయి ఆ డబ్బులు ఇవ్వ తాగుతున్నాయని అదే బాధ పెట్టుకుని చివరికి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై తెలిపారు. మృతుడు కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మహేందర్ తెలిపారు.



## మున్సిపల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

### ఎంపీ వెం నరేందర్ రెడ్డిని కలిసిన వినయ్ రెడ్డి

**ఆర్మూర్,జూన్ 20(జనంసాక్షి):**

ఆర్మూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఎంపీ వేం నరేందర్ రెడ్డిని శనివారం కలిసి విన్నవించారు. మున్సిపాలిటలోని నూతన భవన నిర్మాణానికి నిధులు,నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎస్డిఎఫ్ రూ.ఐదు కోట్లు నిధులు మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇందుకు సానుకులంగా స్పందించినట్లు వినయ్ రెడ్డి తెలిపారు.

# విద్యుత్ తీగల దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్

## దొంగతనానికి ఉపయోగించిన ఆటో స్వాధీనం





**కరీంనగర్ రూరల్, జూన్ 20 (జనంసాక్షి)**
విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అల్యూమినియం విద్యుత్ తీగలను దొంగిలించిన కేసులో ఇద్దరు నిందితులను కరీంనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి దొంగతనానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకుని, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు తమ సిబ్బందితో కలిసి నగునూరు నుంచి జూబ్లీనగర్ వైపు వెళ్లే క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించారు.విచారణలో వారు మహ్మద్ సల్మాన్ అలియాస్ లొల్లు సల్మాన్, ఇమ్రాన్ అలియాస్ ఇమ్రాన్‌గా గుర్తించారు. మరింత లోతుగా విచారించగా, గత నెలలో చల బుత్కూర్ గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రాత్రి సమయంలో ఒక ఆటోలో వెళ్లి, తమతో పాటు రాయాన్ అనే వ్యక్తితో కలిసి సబ్‌స్టేషన్‌లో ఉన్న అల్యూమినియం విద్యుత్ తీగలను దొంగిలించినట్లు అంగీకరించారు. దొంగిలించిన విద్యుత్ తీగలను ఆటోలో తరలించి అనంతరం ఒక గుర్తుతెలియని వ్యక్తికి విక్రయించినట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. వారి సమాచారంతో దొంగతనానికి ఉపయోగించిన ఆటోను గుర్తించి, పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా, ఈ కేసులో పరారీలో ఉన్న రాయాన్ మరియు దొంగిలించిన వస్తువులను కొనుగోలు చేసిన వ్యక్తి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. దర్యాప్తులో ప్రధాన నిందితుడైన మహ్మద్ సల్మాన్ అలియాస్ లొల్లు సల్మాన్‌పై గతంలో కూడా కరీంనగర్ పరిధిలో పలు దొంగతనం కేసులు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. నేరాల నియంత్రణలో భాగంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.



# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన లక్ష్యం

**సిరికొండ జూన్ 20 (జనంసాక్షి):**
అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించడం ప్రధాన ఉద్దేశ్యంగా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. సిరికొండ రైతు వేదికలో తహసీల్దార్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రత్యేక అధికారి ఎస్ఐఆర్ ప్రక్రియపై క్షుణ్ణంగా వివరించారు. 2002 సంవత్సరం ఓటర్ జాబితా ఆధారంగా తీసుకొని నిర్దేశిత నిబంధనల మేరకు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.
ఓటరు జాబితాలో పేరు నమోదు కోసం ఫారం-6, మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారు లేదా రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన వారి పేర్ల తొలగింపుకు ఫారం-7, ఓటరు వివరాల్లో మార్పులు, చేర్పుల కోసం ఫారం-8 వినియోగించాల్సి ఉంటుందని అవగాహన కల్పించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, అనంతరం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామని తెలిపారు.శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ పార్టీల నాయకులు, బియల్ఓలు, బిఎల్ఏలు వ్యక్తం చేసిన సందేహాలు, అపోహలను ఎన్నికల ప్రత్యేక అధికారి నివృత్తి చేశారు. ప్రతి గ్రామానికి చెందిన బూత్ స్థాయి అధికారి, బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు), గ్రామ పాలన అధికారులు (జీపీవోలు), వివిధ రాజకీయ పార్టీల మండల అధ్యక్షులు పాల్గొన్నారు. అధికారులు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.



# యోగతోనే సంపూర్ణ వికాసం

## ప్రిన్సిపాల్ రాజేశ్ రెడ్డి

**సిరికొండ జూన్ 20 (జనం సాక్షి):**
మనిషి సంపూర్ణ వికాసానికి యోగా ఒక దివ్యౌషధమని, ప్రపంచ మానవాళికి శాంతిని చేకూర్చే శక్తి యోగాకే ఉందని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేశ్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన యోగ శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు శారీరక, మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారని, ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, పరస్పర దాడులతో భయానక వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో యోగా మాత్రమే ప్రజలకు ఆరోగ్యవంతమైన, ప్రశాంతమైన, సురక్షితమైన జీవితాన్ని అందించగలదని అన్నారు. అందుకే నేడు ప్రపంచ దేశాలన్నీ యోగ సాధనకు ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు.భారతదేశం ప్రపంచానికి యోగాను అందించిన గొప్ప దేశమని, భారతీయులమైన మనం యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ సౌమిత్రి యోగ, ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు యోగా ఆసనాలపై అవగాహన కల్పిస్తూ, వాటి వల్ల కలిగే శారీరక, మానసిక ప్రయోజనాలను వివరించారు.ఉపాధ్యాయులు శ్రీనివాస్, గంగరాజు ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక సహకార సంఘంలో డీఏపీ కోసం రైతుల బారులు



**సిరికొండ జూన్ 20 (జనం సాక్షి):**
సిరికొండ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) వద్ద శనివారం ఉదయం నుంచే రైతులు భారీ సంఖ్యలో చేరుకున్నారు. డీఏపీ ఎరువుల పంపిణీ జరుగుతుందనే సమాచారంతో రైతులు తెల్లవారు జాము నుంచే కేంద్రానికి చేరుకుని లైన్లలో నిలబడ్డారు. కొందరు రైతులు తమ వంతు కోసం ఆధార్ కార్డులు, చెప్పులు లైన్లలో ఉంచి వేచి ఉండడం కనిపించింది. ప్రస్తుతం మార్కెట్లో 20-20 ఎరువుల ధర సుమారు రూ.2,150 వరకు ఉండగా, డీఏపీ బస్తా రూ.1,350కు లభిస్తుండటంతో రైతులు డీఏపీ కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో నారు మళ్లు, నాట్లు వేసే పనుల్లో నిమగ్నమైన రైతులకు డీఏపీ అవసరం అధికంగా ఉండటంతో సహకార సంఘం వద్ద రద్దీ నెలకొంది.ఎరువుల కొరత తలెత్తకుండా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు తగిన నిల్వలు అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతు న్నారు. సాగు సీజన్ కీలక దశలో ఉండటంతో అవసరమైన ఎరువులను సకాలంలో అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ట్రిబుల్ ఐటీ లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థిని..

**సిరికొండ జూన్ 20( జనం సాక్షి ):**
సిరికొండ మండలం కేంద్రంలోని పిఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో పదవ తరగతి విద్యార్థిని గోగు కార్తీక ప్రతిష్టాత్మక ట్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం అభినందనీయమని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు. అసాధారణ ప్రతిభ కనపరిచి గోగు కార్తీక ప్రతిభకు గుర్తింపుగా రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ మహబూబ్ నగర్ లో ప్రవేశానికి ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో పదవ తరగతి గోగు కార్తీక చదువుకొందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ కష్టపడి ట్రిబుల్ ఐటీ సీట్ సాధించడం పి.ఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల కు, సిరికొండ మండలానికి గర్వకారణంగా నిలిచిందని ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన గోగు కార్తీక కు ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థులు కొందరు గ్రామస్తులు ఘనంగా అభినందించారు. భవిష్యత్ లో




మరిన్ని ఉన్నత శిఖరాలను గోగు కార్తీక అధిరోహించాలని వారు ఆకాంక్షించారు, మొత్తం 7 గురు విద్యార్థులు ఈ సంవత్సరం ఎఎం కి ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు

# మానవతా సేవలో పోలీసు శాఖ

**"మా" అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ**

**వృద్ధులకు పండ్లు, నిత్యావసర సరుకులు పంపిణీ**



**గంభీరావుపేట జూన్ 20 (జనంసాక్షి);**
గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని "మా" అభాగ్యుల వృద్ధాశ్రమాన్ని శనివారం రోజున జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సందర్శించారు.ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు,అవసరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు,బియ్యం,కిరాణా సరుకులు మరియు ఇతర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. సమాజంలో వృద్ధులు, నిరాశ్రయులు,అనాథల సంక్షేమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.వృద్ధుల సేవ చేయడం గొప్ప మానవతా ధర్మమని, వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.అవసరమైన వారికి సేవలు అందించడంలో జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్, మా అనాధ వృద్ధాశ్రమం చైర్మన్ మల్లు గారి నర్సాగౌడ్, వృద్ధాశ్రమ సభ్యులు ఉన్నారు.

## నీట్ అభ్యర్థులకు టీజీఎస్ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం: ఆర్ఎం బి. రాజు

**కరీంనగర్ టౌన్, జూన్ 20 ( జనం సాక్షి)**
ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేకంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు కరీంనగర్ రీజియన్ రీజనల్ మేనేజర్ బి. రాజు తెలిపారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్‌ను చూపించి, ఇంటి నుంచి పరీక్షా కేంద్రానికి వెళ్లేందుకు, అలాగే పరీక్ష అనంతరం తిరిగి ఇంటికి చేరుకునేందుకు ఏసీ బస్సులు మినహా మిగతా అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని వెల్లడించారు.ఈ సౌకర్యం ద్వారా అభ్యర్థులు ఎలాంటి ప్రయాణ ఇబ్బందులు లేకుండా సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నీట్ పరీక్ష రాసే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని టీజీఎస్ఆర్టీసీ ఈ ప్రత్యేక సౌకర్యాన్ని అందిస్తోందని, పరీక్షా కేంద్రాలకు వెళ్లే మార్గాల్లో అవసరమైన బస్సు సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్‌ను వెంట తీసుకెళ్లి ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆర్ఎం బి. రాజు సూచించారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## సదాశివనగర్ ఏవో ప్రజాపతి

**సదాశివనగర్, జూన్ 20 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయ విస్తరణ అధికారులతో, విత్తన డీలర్స్ తో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ప్రజాపతి మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడం ప్రతి డీలర్ బాధ్యత అని అన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలను విక్రయించి రైతులను మోసం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి విత్తన విక్రయ కేంద్రం తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, అలాగే స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్ తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని రైతులకు విక్రయించిన ప్రతి విత్తనానికి బిల్లు ఇవ్వాలని సూచించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకుని భద్రపరచుకోవాలని, ధృవీకరించిన కంపెనీల విత్తనాలనే కొనుగోలు చేయాలని సూచించారు.వానాకాలం సీజన్ నేపథ్యంలో నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్స్ రద్దుతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన వరి సన్న రకాల గురించి వివరించారు.ఈ సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, విత్తనాల డీలర్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**"నేనుసైతం" కార్యక్రమంలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో**

# సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలి

- గంజాయి,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలి
- గంబిరావుపేట పోలీస్ స్టేషన్ నితనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**గంభీరావుపేట జూన్ 20(జనం సాక్షి);**
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా శనివారం గంభిరావు పేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసుల పురోగతి, పెండింగ్ దర్యాప్తులు, స్టేషన్ రికార్డులు, సిబ్బంది హాజరు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తు బాధితులకు చట్టపరిధిలో న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. విధినిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆదేశించారు.నేనుసైతం కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో, గ్రామాల్లో ప్రజలకు నేరాల నియంత్రణలో,కేసుల చేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యత వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీస్ అధికారులు, సిబ్బంది గ్రామాలను సందర్శిస్తు ప్రజలతో మమేకం అవుతూ సైబర్ నేరాలు,రోడ్డు భద్రత నియమాలు , గంజాయి , డ్రగ్స్ వలన కలుగు అనర్థాలపై విస్తృతంగా అగహన కల్పించాలన్నారు. గ్రామాల్లో రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానా స్పదంగా కనిపించే వ్యక్తులను తనిఖీ చేయడంతో పాటు రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచి, ప్రస్తుతం వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి



**కరీంనగర్ రూరల్, జూన్ 20 (జనం సాక్షి):** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. ఈ విషయాన్ని కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ. నిరంజన్ రెడ్డి వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామానికి చెందిన విలాసాగరం కరుణాకర్ (37) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 14వ తేదీన తన ఇంటి నిర్మాణ పనుల కోసం వచ్చిన కూలీలను మొగ్దుంపూర్ గ్రామం వద్ద దింపిన అనంతరం తన ద్విచక్ర వాహనం (టీఎస్ 02 ఇచీ 8064)పై తిరిగి చామనపల్లి గ్రామానికి బయలుదేరాడు.ఈ క్రమంలో కరీంనగర్?పెద్దపల్లి ప్రధాన రహదారిపై రాత్రి సుమారు 8 గంటల సమయంలో ద్విచక్ర వాహనాన్ని అధిక వేగంతో నడుపుతుండగా అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. ప్రమాదంలో కరుణాకర్ తీవ్ర రక్తగాయాలకు గురయ్యాడు. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం అతడిని కరీంనగర్‌లోని భద్రకాళి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.గత ఆరు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కరుణాకర్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు.మృతుడి భార్య విలాసాగరం మంజుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటన రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తోందని, ద్విచక్ర వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు.

## ఉత్తమ ఉద్యోగులను సన్మానించిన బాల్యమిత్రులు



**హుజురాబాద్, జూన్ 20 (జనంసాక్షి) :** తమ ఉద్యోగ నిర్వహణలో ప్రభుత్వం చే ఉత్తమ ఉద్యోగులుగా గుర్తించబడి అవార్డు పొందిన ముగ్గురిని వారి బాల్యమిత్రులు శనివారం ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ కు చెందిన మేకల మహేందర్ రెడ్డి ఎస్సైగా రామగుండం కమిషనరేట్ లో పనిచేస్తూ ఉత్తమ పోలీసుగా అవార్డు పొందాడు. పెద్దపల్లి జిల్లాలో ఏ ఎస్సైగా పనిచేస్తున్న బండ రఘు ఉత్తమ పోలీసుగా అవార్డు పొందాడు. చొప్పదండి వైద్య ఆరోగ్యశాఖలో సూపర్వైజర్ గా పని చేస్తున్న గంగిశెట్టి శ్రీదేవి ప్రశంసా పత్రాన్ని పొందింది. బాల్యంలో తమతో చదువుకొని ఉద్యోగంలో ఉన్నత పదవులు పొందుతూ అవార్డులు పొందుతున్న వారిని శనివారం హుజూరాబాద్ పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో వారి బాల్యమిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తమ బాల్య స్నేహితులు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అవార్డులు పొంది ప్రజలచే ఉన్నతాధికారులతో ప్రశంసలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చింత శ్రీనివాస్, పరాంకుశం కిరణ్ కుమార్, మిడిదొడ్డి ప్రదీప్ కుమార్, దేవరకొండ సంతోష్ ,చింతల రమేష్ సమ్మయ్య విజయేందర్ రెడ్డి అవుదుర్తి శ్రీనివాస్ సాదుల విజయలత, వెంకటేశ్వర్లు, శర్మ శ్రీరామాంజనేయులు, నలుబాల వేణుగోపాల్, భూసారపు శంకర్, ప్రకాష్, బి.వెంకటేశ్వర్లు, సాజిద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

**- అన్ని వర్గాలను మోసం చేసింది - తెలంగాణ రాష్ట్ర ప్రజలు మళ్లీ కెసిఆర్ రావాలంటున్నారు**

**- పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**



**వేములవాడ , జూన్ 20 (జనంసాక్షి):**
అబద్దాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను, రైతులను అన్ని వర్గాలను మోసం చేసిందని అన్నారు. వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నివాసంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తలతో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై కక్ష పూరితంగా వ్యవహరిస్తుందనీ దేశానికి అన్నం పెట్టె రైతుపై, కాంగ్రెస్ కక్ష కట్టి ఇబ్బందులపాలు చేస్తుంది అన్నారు.ఆనాడు బీఆర్ఎస్ పార్టీ అధినేత, కేసిఆర్ రైతులకు అండగా ఉంటూ, వారి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారు.కల్లాల్లో పోసిన వడ్లను, తడిసిన దాన్యాన్ని చివరిగింజ వరకు కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొనుగోలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీల హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు అన్నారు.అప్పటి కేసిఆర్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనిని ప్రజలు గమనిస్తున్నారు.. అందుకే మళ్ళీ కేసిఆర్ రావాలని అంటున్నారు.అబద్దాలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ రైతులు, రాష్ట్ర ప్రజలు ఇబ్బందులతో అల్లాడుతున్నారనీ అన్నారు. రైతులను ఆనాథలు చేయాలనీ రేవంత్ సర్కార్ చూస్తుంది,కానీ వారికీ అండగా బీఆర్ఎస్ పార్టీ ఉందనీరైతుల గోసలను, ప్రభుత్వానికి తెలిజేయసేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేశాం అన్నారు.2కోట్ల 30 లక్షల ఎకరాలకు కేసిఆర్ ఆనాడు రైతులకు సాగు నీరు అందించారు.యూరియా కోసం యాప్ ఎందుకు... యూరియా కావాలంటే క్యూ కట్టలా...? చెప్పులు లైన్ లో పెడుతున్నారు.రైతులు పండించిన వడ్లను కోనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి అడ్డంకి ఏంటనీ రైతులంటే ఎందుకంత కోపం అని అన్నారు.కాళేశ్వరం నిర్మాణం చేశాకే, రైతులకు సాగునీరు అందించారు కేసిఆర్ కాళేశ్వరంతో రాజకీయం చేస్తుంది రేవంత్ సర్కార్ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను కన్నీరు పెట్టిస్తుందని అన్నారు. అన్నిరంగాల్లో రైతులను ఆదుకున్నది ఆనాటి కేసిఆర్ ప్రభుత్వమే. యూరియా బుకింగ్ అనే ఆలోచన అనేది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత ఆలోచనకు నిదర్శనం ,గతంలో మా ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనిని అన్నారు.రైతులకు ఇస్తానన్న రైతుబంధు ఏది..? అసలు ఇస్తారా.. ఇవ్వరా కేంద్రం ప్రకటించే పంటలకే రాష్ట్ర ప్రభుత్వం కొంటామని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. దరిద్రమైన పాలన. కాంగ్రెస్ పాలన రైతులను కంతతడి పెట్టిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అందుకే తెలంగాణ ప్రజలంతా కేసిఆర్ మళ్లీ రావాలని కోరుకుంటున్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి..**



గోదావరిఖని, జనంసాక్షి:
పెద్దపల్లి జిల్లా రామగుండం నగరంలోని 23వ డివిజన్ ప్రగతినగర్కు చెందిన బద్రి లక్ష్మి నిరుపేద మహిళ ఇటీవల తన తల్లిని కోల్పోయి తీవ్ర విషాదంలో ఉన్న విషయం తెలుసుకున్న బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్రెడ్డి వెంటనే స్పందించారు.విహెచ్ఆర్ టీం సభ్యులు సమాచారం అందించడంతో హరీష్రెడ్డి నెల రోజుల పాటు సరిపడే నిత్యావసర సరుకులతో పాటు బియ్యం సంచిని అందజేసి ఆర్థికంగా అండగా నిలిచారు.ఈ సందర్భంగా ఆయన ఫోన్ ద్వారా మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు విహెచ్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా తమకు సమాచారం అందించాలని బాధితురాలు బద్రి లక్ష్మికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి సతీష్, కంకల దేవేందర్, బూరుగు వంశీకృష్ణ, కదర్ల శ్రీధర్, శ్రీకర్, వినయ్, మనోజ్, అజయ్ నిజాం తదితరులు పాల్గొన్నారు. స్థానికులు వ్యాల్ల హరీష్ రెడ్డి సేవా కార్యక్రమాలను అభినందించారు.

# జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్ జన్మదిన వేడుకలు..



అంతర్గాం, జనంసాక్షి:
బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి సూచన మేరకు తబిత ఆశ్రమంలో బీజేపీ శ్రేణులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుల సంధ్యారాణి సూచన మేరకు స్థానిక తబిత ఆశ్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారుల మధ్య వడ్డేపల్లి రామచందర్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించి అనంతరం చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తమ సేవాభావాన్ని చాటుకున్నారు.సమాజ సేవే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ముందుకు సాగుతోందని వారు పేర్కొన్నారు.వడ్డేపల్లి రామచందర్ ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, జక్కన్న బాలు, జక్కుల పద్మ, బూడిద హర్ష, చిలువేరు కుమార్, హనుమాన్ల వెంకటేష్, కుమార్, ఏరుకొండ తిరుపతి, సింగారం శ్రీకాంత్, ఓబీసీ మోర్చా నాయకులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు...

# ప్రమాదాల నివారణకే బైపాస్ రోడ్డులో విద్యుత్ దీపాలు

**- పట్టణాభివృద్ధే లక్ష్యంగా మౌలిక వసతుల కల్పన**

**- నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**వేములవాడ, జూన్ 20 (జనంసాక్షి):**
వేములవాడ పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ఇందులో భాగంగానే రహదారుల ఆధునీకరణ, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో పట్టణ బైపాస్ రోడ్డులో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం రోజున పనుల పురోగతిని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బైపాస్ రోడ్డు పొడవునా జరుగుతున్న విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వైరింగ్ పనులను వారు దగ్గరుండి వీక్షించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యత, ఇప్పటివరకు పూర్తయిన పనుల వివరాలను అక్కడ ఉన్న ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.?రాత్రి వేళల్లో ప్రయాణించే వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడా నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా, అత్యాధునిక సాంకేతికతతో, నిర్ణీత గడువులోగా పనులన్నీ ముగించి వెలుతురును అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. బైపాస్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ అందుబాటులోకి వస్తే చీకటి కారణంగా జరిగే రహదారి ప్రమాదాలు పూర్తిగా తగ్గుముఖం పడతాయని, వాహనదారులకు మెరుగైన వెలుతురు లభించి ప్రయాణం ఎంతో సురక్షితంగా మారుతుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. పట్టణ ప్రజలతో పాటు వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు సైతం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన ధ్యేయమని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో త్వరలోనే ఈ పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని మున్సిపల్ చైర్మన్ వివరించారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలి

**- అధికారులకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సూచన**

**- వనమహోత్సవాన్ని అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపు**

**వేములవాడ, జూన్ 20 (జనంసాక్షి):**
వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శనివారం పట్టణ ప్రగతి పనులపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్ సంయుక్తంగా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో సాగుతున్న నక్షా సర్వే పురోగతి, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు, పెన్షన్ ఐ-ఆప్షన్ అథెంటికేషన్, వనమహోత్సవం కార్యక్రమాలపై వార్డు అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు. ?ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ నక్షా సర్వేలో భూములు, ఆస్తుల వివరాల నమోదులో అత్యంత ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలన్నారు. సాంకేతిక సమస్యలను అధిగమిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వేను వేగవంతం చేయాలని మేనేజర్ సంపత్ రెడ్డిని ఆదేశించారు. అలాగే, నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూడాలని, దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి నివేదికలు సిద్ధం చేయాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ నిధులు సకాలంలో చేరేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు.?పెన్షన్ ఐ-ఆప్షన్ అథెంటికేషన్ ప్రక్రియకు సోమవారమే చివరి తేదీ అని, ఆలోగా అర్హులందరికీ అథెంటికేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం, రానున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రాధాన్యత పథకాల అమలులో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, నక్షా సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే, పెన్షన్ ప్రక్రియల్లో ఎలాంటి అలసత్వాన్ని వహించవద్దని పేర్కొన్నారు. వేములవాడ మున్సిపాలిటీని జిల్లాలోనే ఆదర్శంగా నిలపాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, వార్డు అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయండి

## -బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష

**పెద్దపల్లి,జూన్ 20(జనంసాక్షి) :**
రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న తీరు అత్యంత దారుణమని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు భిన్నంగా వ్యవహరిస్తూ అన్నదాతలను నిలువునా మోసం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు దాసరి ఉష తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.శనివారం జిల్లా కేంద్రంలోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దాసరి ఉష మాట్లాడుతూ రాష్ట్రంలోని వ్యవసాయ పరిస్థితిపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తప్పుబట్టారు.ఎన్నికలకు ముందు చివరి గింజ వరకు కొంటామని,అన్ని పంటలకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తామని ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం,నేడు అధికారంలోకి వచ్చాక మాట మార్చిందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం ఎంత పంటను కొంటుందో,అంతే కొంటామని చెప్పడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఆమె విమర్శించారు.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి,ఇప్పుడు కేవలం కొన్ని రకాల పంటలకు మాత్రమే పరిమితం కావడం రైతులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు యూరియా బస్తాల కోసం రైతులు చెప్పులు పెట్టి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి నెలకొందని,తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత పంజాబ్‌ను మించే స్థాయిలో వరిని



పండించిన మన రైతన్నలు, ఇప్పుడు మళ్లీ సమైక్య పాలననాటి ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోందని ఆమె గుర్తు చేశారు.ఆనాడు అన్ని పంటలకు బోనస్ అని చెప్పి,ఇప్పుడు నిబంధనల పేరుతో రైతులను మోసం చేయడం ఏంటని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో వ్యవసాయ విస్తీర్ణం పెరిగినప్పటికీ,దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు.రైతుల పొట్ట కొట్టేలా రాజకీయాలు చేయడం మానుకోవాలని, రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రైతుల ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని,లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.సమావేశంలో నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు,చిన్నకల్వల మాజీ ఎంపీటీసీ సంపత్,ఓదెల మండల నాయకులు బీరం రవి,రాంపల్లి వార్డ్ సభ్యులు శ్రవణ్,నర్సయ్య,కనగర్తి గ్రామ వైస్ ప్రెసిడెంట్ సదయ్య,నాయకులు డోది అశోక్, మల్లేష్, మహేందర్, అబ్దుల్ మాలిక్,అవినాష్,అంజయ్య,వంశీ,శ్రీను,హరికృష్ణ,సింగసాని అనిల్,సంతోష్,చందు,సాయి చరణ్,పుల్లూరి అవినాష్,రైతు ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ఒడిశా లో రాఘవ పూర్ ఒగ్గు డోలు ప్రదర్శన

### - ఆకట్టుకున్న ఒగ్గు కళాకారుల నృత్యం



పెద్దపల్లి,జూన్ 20(జనంసాక్షి) : ఒడిశా రాష్ట్రంలోని సంబల్ పూర్ లో నిర్వహించిన శీతల్ షష్టి మహోత్సవాలలో రాఘవపూర్ ఒగ్గు డోలు ప్రదర్శన, కళాకారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన కుంట రాజ్ కుమార్ ఒగ్గు డోలు కళాకారుల బృందం తో చేసిన నృత్యాలు , అక్కడి ప్రజలను ఆకట్టుకోగా , 50 కి పైగా కళా రంగాలు రాగా వేలాది మంది కళాకారుల ప్రదర్శన కంటే ఒగ్గు డోలు ప్రదర్శన బాగుందని అక్కడి ప్రజలు పేర్కొన్నట్లు తెలిపారు. ఒకరి పై ఒకరు నిల్చొని డోలు ప్రదర్శన అక్కడి చూపరులను చాలా ఆకర్షించింది. ఒగ్గు డోలు ప్రదర్శన తో తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా రాఘవపూర్ గ్రామానికి మంచి పేరు దక్కిందని టీం లీడర్ కుంట రాజ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రోత్సాహకాలు ఉంటే దేశ వ్యాప్తంగా ప్రదర్శన లు చేపడుతామని పేర్కొన్నారు. ఈ బృందం లో ఒగ్గు డోలు కళాకారులు , చిమ్మల్ల అశోక్ , ఎలబోయిన కుమార్ , మహేష్ చంద్ర, దేవేందర్ , జంగిలి రాజు , ఈరు రమేష్, నవీన్, జంగిలి దిలీప్, జంగిలి రాజు, పెద్ది వెంకటేష్ ఉన్నారు.

## వేములవాడ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**వేములవాడ, జూన్ 20 (జనంసాక్షి):**
వేములవాడ పట్టణ లయన్స్ క్లబ్ 2026-27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గాన్ని శుక్రవారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలో నిర్వహించిన క్లబ్ ముఖ్య సభ్యుల సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులుగా బచ్చు వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కొమ్మ నటరాజు , కోశాధికారిగా డాక్టర్ జనపాల వినయ్ చక్రవర్తి ఎన్నికయ్యారు.లయన్స్ క్లబ్ రీజనల్ డిగ్నిటరీ, పీడీజీ లయన్ అనంతుల శివప్రసాద్ .పి ఎం జే ఎఫ్ సమక్షంలో నూతన కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని, పేదలకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ ప్రతినిధులు వల్లాల కృష్ణహరి, కొల్లూరి ఆనందం, రాపెల్లి శ్రీధర్,మారం కుమార్, కటకం శ్రీనివాస్, తీగల వెంకటేశ్వరరావు, చీకోటి సంతోష్‌లతో పాటు క్లబ్ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.






## చదువుతో నే సమాజ అభివృద్ధి

### - చెడువ్యాసనాలకి దూరంగ ఉండాలి
### - పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్

**పెద్దపల్లి,జూన్ 20(జనంసాక్షి) :**
విద్యార్థులు చదువుతో పాటు సమాజ అభివృద్ధికి పాటు పడాలని పెద్దపల్లి సి ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు.శుక్రవారం ప్రభుత్వ బాలుర పాఠశాల లో నశా ముక్త్ భారత్ అభియాన్- నశా ముక్త్ భారత్ సప్తః మధ్యపానం మరియు మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా విద్యార్థులకు అవగాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మాధక ద్రవ్యాల నిర్మూలన విద్యార్థుల చేతుల్లో ఉందని దానికి బానిసలు కావొద్దని సూచించారు. పిల్లలకు తల్లిదండ్రులకు స్నేహ పూర్వక వాతావరణం ఉండాలని,మంచి చెడులు మాట్లాడుకుంటేనే పిల్లల భవిష్యత్ చెడు దారి పడకుండా ఉంటుందన్నారు.డ్రగ్స్ కు బానిసలై యువత జీవితాలు నాశనం చేసుకుంటున్నారని మత్తు కు బానిసలైన వారికోసం డి-అడిక్షన్ సెంటర్ లు పనిచేస్తున్నాయని, సమాజ అభివృద్ధి లో విద్యార్థులు, యువత ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో లో హెడ్ మాస్టర్ లక్ష్మణ్, డి-అడిక్షన్ సెంటర్ కో-ఆర్డినేటర్ శ్యామల మరియు టీమ్ సిబ్బంది మరియు (డి డబ్ల్యు ఓ) సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ నిధి రికవరీ, రుణాల పంపిణీ 100 శాతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
### - అవకతవకలకు పాల్పడే (వివో ఏ)లు, బకాయిలు చెల్లించని సంఘాలపై చర్యలు
### - జూన్ నెలాఖరు నాటికి రికవరీ, క్రెడిట్ లక్ష్యాల్లో గణనీయ పురోగతి సాధించాలి
### - స్త్రీ నిధి జిల్లా సమీక్షా సమావేశంలో అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,జూన్ 20(జనంసాక్షి) :**
స్త్రీ నిధి రికవరీని 100 శాతానికి పెంచడంతో పాటు రుణాల పంపిణీని శత శాతం పూర్తి చేసే దిశగా అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధ్యక్షతన నిర్వహించిన స్త్రీ నిధి జిల్లా సమీక్షా సమావేశం లో రికవరీ, రుణాల పంపిణీ, డిజిటల్ సేవల వినియోగం, సుస్థిర జీవనోపాధులు, ఆర్థిక క్రమశిక్షణ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో స్త్రీ నిధి రుణ చెల్లింపులు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగాలని, అన్ని రికవరీలు “మన స్త్రీ నిధి యాప్” ద్వారానే బదిలీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లావాదేవీలలో పారదర్శకత, వేగవంతమైన అడ్జస్ట్‌మెంట్, సమగ్ర సమాచార నిర్వహణ కోసం అన్ని స్థాయిలలో యాప్ వినియోగాన్ని మరింత విస్తరించాలని తెలిపారు.అక్రమాలకు పాల్పడే ఋూాల అంశంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించని స్వయం సహాయక సంఘాలపై అవసరమైతే రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు.రికవరీతో పాటు ఇతర విధుల నిర్వహణలో స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సిబ్బందికి అన్ని స్థాయిలలో పూర్తి సహకారం అందించాలని, విధుల నిర్వహణకు ఆటంకం కలిగించే చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.జూన్ నెలాఖరు నాటికి జిల్లా రికవరీని 70 శాతానికి పెంచాలని, క్రెడిట్ లక్ష్యాన్ని కనీసం 30 శాతానికి చేరేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జీవనోపాధి రుణాల మంజూరునుఅ పెంచడంతో పాటు జీరో రికవరీ సంఘాల సంఖ్యను సున్నాకు తీసుకురావాలని సూచించారు.జూలపల్లి, ఎలిగేడు, పాలకుర్తి, మంథని, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్, పెద్ద పల్లి మండలాల్లో రికవరీ పనితీరు మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జూన్ నెలాఖరు నాటికి గణనీయమైన పురోగతి సాధించేలా క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.మహిళల సుస్థిర జీవనోపాధుల అభివృద్ధికి స్త్రీ నిధి రుణాలను సమర్థవంతంగా వినియోగించేలా అన్ని శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, అదే సమయంలో ఆర్థిక క్రమశిక్షణ, సకాలంలో రుణ చెల్లింపులు, క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి సహకారం అందించడం అవసరమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ మీ. కాళిందిని,ాణ=ఙా రవీందర్ , స్త్రీ నిధి ఆర్ ఎం ఆర్. దుర్గా ప్రసాద్ జిల్లా సమాఖ్య అధ్యకురాలు స్వప్న కార్యదర్శి శోభా, కోశాధికారి +. స్వప్న అందరూ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు వివిధ శాఖల అధికారులు, సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి సిబ్బంది, జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు..